సకాలంలో దవాఖానలో చేర్పించి.. ప్రాణాలు కాపాడి

మానవత్వం చాటుకున్న ట్రాఫిక్ కానిస్టేబుల్

కానిస్టేబుల్ శ్రవణ్

ఖైరతాబాద్, ఆగస్టు 17 : ప్రాణాపాయ స్థితిలో ఉన్న ఓ బాలుడిని సకాలంలోఆస్పత్రికి చేర్చి అతని ప్రాణాలు కాపాడాడు ఓ ట్రాఫిక్ కానిస్టేబుల్. పంజాగుట్ట ట్రాఫిక్ కానిస్టేబుల్ శ్రవణ్ శనివారం పంజాగుట్ట చౌరస్తాలో విధులు నిర్వహిస్తుండగా, ఖమ్మం జిల్లాకు వెంకటేశ్ .. తీవ్ర అస్వస్థతతో బాధపడుతున్న ఏడు నెలల కుమారుడిని తీసుకొని అంబులెన్స్‌లో హైదరాబాద్‌కు వచ్చాడు. ఆస్పత్రి అడ్రస్ దొరకకపోవడంతో పంజాగుట్ట చౌరస్తాలో అంబులెన్స్ చక్కర్లు కొడుతుండగా అక్కడే విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ శ్రవణ్ గమనించాడు. వెంటనే అంబులెన్స్‌ను ఆపి బంజారాహిల్స్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తీసుకెళ్లాడు. అక్కడ ఆస్పత్రిలో బాలుడిని చేర్పించాడు. సకాలంలో ఆస్పత్రికి చేర్పించిన కానిస్టేబుల్‌కు తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు.

బోడుప్పల్‌లో భారీ చోరీ

పీర్జాదిగూడ, ఆగస్టు 17: బంధువుల దహన సంస్కారాలకు వెళ్లి వచ్చేసరికి ఇంట్లో దొంగలు పడ్డారు. బీరువాలోని రూ. 25లక్షల విలువైన బంగారు ఆభరణాలు, రూ.లక్షా నగదును దొంగిలించారు. ఈ సంఘటన మేడిపల్లి పోలీస్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. బోడుప్పల్ ద్వారకానగర్ ఫేస్-2లో నివాసం ఉంటున్న పి.సంతోష్ ప్రైవేటు ఉద్యోగి. ఈ నెల 16న నగరంలోని మంగళ్‌హాట్‌లో ఉంటున్న తన మామ చనిపోవడంతో దహనసంస్కారాలకు కుటుంబసభ్యులతో కలసి వెళ్లాడు. తిరిగి మధ్యాహ్నం వచ్చి చూసేసరికి ఇంటి తాళం పగులగొట్టి ఉంది. లోనికి వెళ్లి చూడగా బీరువాలోని వస్తువులు చిందరవందరగా పడి ఉన్నాయి. అందులో ఉన్న రూ. 25లక్షల విలువైన 40 తులాల బంగారు ఆభరణాలతో పాటు రూ.లక్ష నగదు కనిపించలేదు. బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

పిల్లలతో భానుప్రియ (ఫైల్)

పిల్లల అనారోగ్యం.. కుటుంబ కలహాలు

ఇద్దరు పిల్లలతోసహా తల్లి బలవన్మరణం

శామీర్‌పేట చెరువులో తల్లీకూతుళ్ల మృతదేహాలు లభ్యం

ఇంకా లభించని బాలుడి ఆచూకీ

శామీర్‌పేట, ఆగస్టు 17 : పిల్లల అనారోగ్యం, కుటుంబ కలహాలతో మనస్తాపం చెందిన ఓ మహిళ.. తన ఇద్దరు పిల్లలతో కలిసి చెరువులో దూకి ఆత్మహత్యకు పాల్పడింది. అయితే తల్లీకూతుళ్ల మృతదేహాలు లభ్యమవగా, బాలుడి ఆచూకీ లభించలేదు. ఈ సంఘటన శామీర్‌పేట పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం వెలుగు చూసింది. పోలీసులు, బాధిత కుటుంబీకుల కథనం ప్రకారం వివరాలు... సిద్దిపేట జిల్లా, ములుగు మండల కేంద్రానికి చెందిన మర్కంటి స్వామికి భార్య భానుప్రియ(30), కొడుకు వేదాంశ ఆనంద్(05), కూతురు దీక్ష(04)లు. కొంతకాలంగా కూతురు దీక్ష క్యాన్సర్ వ్యాధితో బాధపడుతుంది. దీని కితోడు కుటుంబ కలహాలు మొదలయ్యాయి. దీంతో తీవ్ర మనస్తాపం చెందిన భానుప్రియ మరమే శరణ్యంగా ఆలోచించి.. ఈ నెల 15న ఇద్దరు పిల్లలను తీసుకుని ఇంటి నుంచి బయటకు వెళ్లింది. అయితే.. సాయంత్రం అయినా ఇంటికి రాకపోవడంతో స్వామి పరిసర ప్రాంతాల్లో గాలించినా, బంధువుల వద్ద ఆరా తీసినా ఆచూకీ లభించలేదు. దీంతో ములుగు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్న క్రమంలో శామీర్‌పేట చెరువులో మహిళ, చిన్నారి మృతదేహాలు లభ్యమయ్యాయి. వీరి ఆచూకీ కోసం శామీర్‌పేట సీఐ శ్రీనాథ్ , పోలీసులు పరిసర పోలీస్ స్టేషన్లను సంప్రదించగా మొలుగు పోలీస్ స్టేషన్‌లో మహిళ, ఇద్దరు పిల్లలతో అదృశ్యమైన కేసు నమోదైనట్లు గుర్తించారు. వెంటనే పోలీసులు.. బాధిత కుటుంబీకులకు సమాచారం అందించారు. కాగా శామీర్‌పేట చెరువులో భానుప్రియ, కూతురు దీక్ష మృతదేహాలు మాత్రమే లభ్యంకాగా, వేదాంధ ఆనంద్ ఆచూకీ మాత్రం లభించలేదని పోలీసులు తెలిపారు.

పోక్సో నిందితుడికి స్టేషన్ బెయిల్ ఎలా ఇస్తారు?

హబీబ్ అలీకి మంత్రులు, పోలీసుల సహకారం ఉంది..

నిందితుడిపై పీడీ యాక్ట్ నమోదు చేయాలి

రాష్ట్రీయ యువ హిందూ వాహిని స్పోక్స్ పర్సన్ మాధవీలత

హబీబ్ అలీ సుల్తాన్ ఫొటోలను ప్రదర్శిస్తున్న మాధవీ లత, అనురాగ్

ఖైరతాబాద్, ఆగస్టు 17 : మహిళలు, పిల్లలను లైంగికంగా వేధించిన ఘటనలో పోక్సో, ఇతర కేసులు ఎదుర్కొంటున్న నిందితుడికి స్టేషన్ బెయిల్ ఎలా ఇస్తారని రాష్ట్రీయ యువ హిందూ వాహిని స్పోక్స్ పర్సన్ మాధవీలత పోలీసులను ప్రశ్నించారు. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో శనివారం సాయంత్రం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రాష్ట్రీయ యువ హిందూ వాహిని జాతీయ అధ్యక్షుడు మహంత్ అనురాగ్ భృగువంశీతో కలిసి ఆమె మాట్లాడుతూ.. ఆసరా గ్లోబల్ పేరుతో సంస్థను నిర్వహిస్తూ, న్యాయవాదిగా ఉన్న హబీబ్ సుల్తాన్ అలీని ఏడాదిన్నర క్రితం న్యాయ సలహా కోసం ఓ మహిళా పారిశ్రామికవేత్త తన ఇంటికి పిలిపిస్తే.. ఆమె కంటి ఎదుట ఎనిమిదేండ్ల కుమార్తెతో అతను అసభ్యంగా ప్రవర్తించి లైంగిక వేధింపులకు పాల్పడ్డాడన్నారు. ఈ ఘటనపై ఆ తల్లి నిలదీస్తే ఎవరికైనా చెబితే అంతు చూస్తానని బెదిరించాడని, కిడ్నాప్‌కు సైతం యత్నించాడన్నారు. అతని నుంచి తప్పించుకొని ఎట్టకేలకు పోలీసులను ఆశ్రయిస్తే విచారణ చేపట్టి హబీబ్ అలీ.. మైనర్‌పై లైంగిక వేధింపులకు పాల్పడినట్లు తేల్చారని, అతనిపై పోక్సో చట్టం కింద కేసు నమోదు చేశారన్నారు. అయినా.. స్టేషన్ బెయిల్‌పై తిరుగుతూ తన వికృత చేష్టలను కొనసాగిస్తున్నాడని ఆరోపించారు. ఇటీవల తన సంస్థకు సంబంధించిన ఓ కార్యక్రమం పోస్టర్లను ప్రస్తుత మహిళా మంత్రితో కలిసి ఆయన ఆవిష్కరించాడని, పోక్సో నిందితుడు అని తెలిసి కూడా అతడి కార్యక్రమాన్ని మంత్రి ఎలా ప్రోత్సహిస్తారని ప్రశ్నించారు. ఇలాంటి వారిని ప్రోత్సహిస్తే మహిళా మంత్రి అయి ఉండి ఆడపిల్లలకు ఎలాంటి న్యాయం చేస్తారన్నారు. హబీబ్ సుల్తాన్ అలీ చిట్టా తన వద్ద ఉందని, బాధిత బాలిక తల్లి శామీర్‌పేట పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు (ఎఫ్ఐఆర్ నం.48/2024) కేసు నమోదు చేశారన్నారు. గచ్చిబౌలి పోలీసు స్టేషన్ పరిధిలో ఓ మహిళకు మత్తుమందు ఇచ్చి లైంగిక వేధింపులకు పాల్పడిన ఘటనలో (ఎఫ్ఐఆర్ నం.1291/2022) అతనిపై 345(ఎ), 354(డి) అండ్ 506 ఐపీసీ కేసులు, షీటీమ్స్‌లో (ఫిర్యాదు నం.440/2022) తదితర కేసులతోపాటు జాతీయ మానవ హక్కుల కమిషన్ సైతం ఇతనిపై కేసు నమోదు చేసిందన్నారు. ప్రముఖులు, పోలీసు అధికారులతో కలిసి ఫొటోలు దిగుతూ.. వారి అండదండలు ఉన్నాయని చెబుతుంటాడని, అనేక కేసుల్లో నిందితుడిగా ఉన్న అతడిని పోలీసులు ఎలా దగ్గరకు రానిస్తారని ప్రశ్నించారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి నిందితుడిపై పీడీ యాక్టు నమోదు చేసి జైలుకు పంపాలని డిమాండ్ చేశారు.

సాఫ్ట్‌వేర్ కోర్సులకు ఉచిత శిక్షణ

కాచిగూడ, ఆగస్టు 17: నేషనల్ స్కిల్ అకాడమీ ఆధ్వర్యంలో సాఫ్ట్‌వేర్ కోర్సులకు తెలంగాణ వ్యాప్తంగా నిరుద్యోగులకు ఉచిత ఆన్‌లైన్ శిక్షణ కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు నేషనల్ స్కిల్ అకాడమీ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ సాయి శ్రీమాన్‌రెడ్డి తెలిపారు. కాచిగూడలో శనివారం ఆయన మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం ఆమోదించిన అంతర్జాతీయ సాఫ్ట్‌వేర్ కోర్సుల్లో శిక్షణ ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. సైబర్ సెక్యూరిటీ, ఎథికల్ హాకింగ్ కోర్సులు, ఆర్కిటెక్ట్, సెక్యూరిటీ విభాగం, డేటాసైన్స్, బిగ్ డేటా, క్లౌడ్ కంప్యూటర్, జావా, ఒరాకిల్ కోర్సుల్లో ఆన్‌లైన్ శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. కోర్సులు పూర్తి చేసిన అభ్యర్థులకు దేశ, విదేశాల్లో విస్తృతమైన ఉపాధి అవకాశాలు పొందవచ్చని తెలిపారు. ఇంటర్, డిగ్రీ, డిప్లమా, పీజీ, చదివిన యువతి, యువకులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని కోరారు. వివరాలకు ఫోన్ నం. 95058 00050 / 47, www.nationalskillacademy.inలో సంప్రదించవచ్చని కోరారు.

వివరాలను వెల్లడిస్తున్న బాలానగర్ జోన్ డీసీపీ సురేశ్‌కుమార్, చిత్రంలో నార్కొటిక్ ఎస్పీ సీతారాం, డీఎస్పీ శ్రీధర్, తదితరులు

అల్లూరి జిల్లా నుంచి ఆశిష్ ఆయిల్

నగరంలో విక్రయం.. వ్యక్తి అరెస్టు

కుత్బుల్లాపూర్, ఆగస్టు 17 : ఆశిష్ ఆయిల్ విక్రయిస్తున్నట్టు సమాచారం అందుకున్న తెలంగాణ యాంటీ నార్కొటిక్ బ్యూరో (టీఎన్ఏఎన్‌బీ), బాలానగర్ పోలీసులు సంయుక్తంగా ఓ ఇంటిపై దాడిచేసి నిందితుడిని అరెస్టుచేసి, అతడి నుంచి ఆయిల్‌ను స్వాధీనం చేసుకున్నారు. శనివారం బాలానగర్ జోన్ డీసీపీ సురేశ్‌కుమార్ తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వివరాలు వెల్లడించారు. ఏపీ, శ్రీకాకుళం జిల్లా కోటబొమ్మాళి మండలం, మంచాలపేట్ గ్రామానికి చెందిన అలా సింహాచలం అలియాస్ సాయి(27) కుత్బుల్లాపూర్ పద్మానగర్ ఫేస్-1లో నివాసం ఉంటున్నాడు. అయితే ఈజీగా డబ్బు సంపాదించేందుకు డ్రగ్స్ సరఫరా దారిని ఎంచుకున్నాడు. ఈ క్రమంలో సింహాచలం.. ఏపీలోని అల్లూరి జిల్లా చింతపల్లిలో 1 లీటర్ ఆశిష్ ఆయిల్‌ను రూ.1 లక్షకు కొని.. నగరంలో 5గ్రాముల చొప్పున రూ.3 నుంచి 4 వేల వరకు విక్రయిస్తున్నాడు. దీనిపై సమాచారం అందుకున్న తెలంగాణ యాంటీ నార్కోటిక్ బ్యూరో అధికారులతో పాటు బాలానగర్ జోన్ పోలీసులు సింహాచలం ఇంటిపైదాడి చేసి.. అతడిని అదుపులోకి తీసుకుని.. ఆయిల్‌ను స్వాధీనం చేసుకున్నారు. విచారణలో అల్లూరి జిల్లాకు చెందిన ఏడుగురి నుంచి ఈ ఆయిల్‌ను కొనుగోలు చేసినట్టు ఒప్పుకున్నాడు. నార్కొటిక్ ఇన్‌స్పెక్టర్ సంతోష్‌కుమార్, బాలానగర్ ఇన్‌స్పెక్టర్ నవీన్‌కుమార్, నార్కొటిక్ ఎస్సై రాంనారాయణ, బాలానగర్ ఎస్సై వెంకటేశ్‌లను డీసీపీ అభినందించారు. సమావేశంలో టీఎన్ఏఎన్‌బీ ఎస్పీ సీతారాం, డీఎస్పీ శ్రీధర్, బాలానగర్ ఏసీపీ హనుమంతరావు ఉన్నారు.

భార్యపై కత్తితో దాడి.. కేసు నమోదు

మెహిదీపట్నం ఆగస్టు 17: భార్యకు 25, భర్తకు 45 సంవత్సరాల వయస్సు.. ఇద్దరి మధ్య మనస్పర్థలు... ఈ నేపథ్యంలో శనివారం తెల్లవారుజామున భార్యపై భర్త కత్తితో దాడిచేసి చంపడానికి యత్నించాడు. ఈ సంఘటన ఆసిఫ్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం.. ఆసిఫ్‌నగర్ హుడా కాలనీలో నివసించే వసంత్(45), జ్యోతి(25)లు దంపతులు, వసంత్ ఆటో నడుపుతుంటాడు. ఇద్దరి మధ్య 20 సంవత్సరాల వయస్సు తేడా ఉండటంతో తరచూ గొడవలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో శనివారం తెల్లవారుజామున వసంత్.. భార్యతో గొడవ పడి.. కత్తితో దాడిచేశాడు. సమాచారం అందుకున్న పోలీసులు గాయాలైన ఆమెను ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. భర్తను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

BUSINESS OFFER

★మంచి రన్నింగ్‌లో ఉన్న Biscuits Chikki హోల్‌సేల్ బిజినెస్ చేయడానికి Investment Partner కావలెను. 8106734546. NT-331717

PACKERS & MOVERS

★Sri Sai Packers & Movers Local and all over India, Resonable Price. Head Office Nacharam: 27176927, Ameerpet: 9866379391, DSNR: 9666993927, KKP: 9949513929, MP: 9848263927, ECIL: 9666983927. NT-325893

PEST CONTROL

★ARG పెస్ట్ కంట్రోల్, సర్వీస్, చెదలు 2BHK 2,000/-, 3BHK 2,500/-, బొద్దింకలు జెల్ 599/- చీమలు, ఎలుకలు, నల్లులు, బల్లులు, న్యూ కన్‌స్ట్రక్షన్ 10 yrs. వారెంటీ. Ph: 9912808736. NT-325883

GOLD FINANCE

★మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739. NT-332623

TOURS & TRAVELS

★23/09 - రామేశ్వరం, అరుణాచలం, శ్రీరంగం 22 యా, 10 రో॥; *19/10 - 8 జ్యోతి॥, 4 ద్వార॥ 13 రో॥; *నవంబర్‌లో కాశీ, నేపాల్, ముక్తినాథ్ 13 రో॥; *05/12 - కాశీలో 9 ని॥; 21/01 - గంగాసాగర్, గౌహతి, బైద్యనాథ్ 12 రో॥. భాస్కరరావు. Ph: 9848486847. NT-331661

OLD AGE HOME

★వృద్ధులు, Rtd. ఎంప్లాయీస్ విలాసవంతమైన గదులు, లిఫ్ట్, మేడిపల్లి, 24/7 మెడికల్ సర్వీస్. ఉప్పల్ మరియు ECIL-కీసర రోడ్, చీర్యాల్ 'X' రోడ్, భోజన వసతితో. ఫోన్: 7981467036, 9391039990, 9515474083. NT-331709

KIDNY STONES

★మూత్ర పిండాల్లో రాళ్ల సమస్యకు ఆపరేషన్ లేని హోమియో పరిష్కారం, 47 సం॥ అనుభవంతో 100% గ్యారంటీ. జయసూర్య హోమియో క్లినిక్ A Centre for Kidny Stones, Opp: రైల్వే డిగ్రీ కాలేజ్, మెట్రో పిల్లర్ నెం. 1058, తార్నాక, సికింద్రాబాద్. ఫోన్: 9866007924, 9550336677, 040-27000580. NT-332616

PLOT FOR SALE

★KPHB Pragathi Nagar, 200 Sq.yards North Facing Plot for Sale. Call: 9000227909, 9010320459. NT-336702

PLOT FOR SALE

★హైదరాబాద్‌లో మరో న్యూయార్క్... ఫోర్త్ సిటీ... మహేశ్వరం ముచ్చర్ల, కందుకూర్‌లో ప్లాట్లు 16 ఎకరాలు కొత్త వెంచర్... & రీసేల్ ప్లాట్లు... ఇప్పుడే కొనండి... కోటీశ్వరులు కండి... Cont: 8008091512. NT-332629

★75 ఎకరాల గ్రేటర్ కమ్యూనిటీ బిగ్ వెంచర్ నియర్ ఆలేరు యాదాద్రి, రిసార్ట్స్, కాటేజెస్, క్లబ్‌హౌస్, స్విమ్మింగ్‌పూల్, ఎమినిటీస్ ఫ్రీ. Per Sq.yd. 5,000/-మాత్రమే. సంప్ర: 6304274859. NT-339543

★కరీంనగర్ హైవే ఫేస్ ఫేసింగ్‌కి DTCP ఓపెన్ ప్లాట్స్ బెంగళూర్ హైవేకి అతి దగ్గరలో అతి తక్కువ ధరలకే ప్లాట్స్ అమ్మబడును, బ్యాంకు లోన్ Available, Ph: 8885731233, 9948033142. NT-326216

★కొండమడుగు నాగినేనిపల్లి విలేజ్ ఎయిమ్స్ నుండి 5 మినిట్స్ జర్నీలో 100 ఫీట్ రోడ్‌కి ఫార్మ్‌ల్యాండ్ & కాటేజెస్ per మంత్ 8 వేలు రెంటల్ ఇన్‌కమ్. 121 Sq.yds., 242 Sq. yds. (మార్కెటింగ్ పర్సన్స్ కావలెను) సంప్రదించండి: 8106173322, 8367482483. NT-339539

★షాద్‌నగర్ @ కేశంపేట్‌లో DTCP లేఔట్‌లో, ఫుల్ డెవలప్‌మెంట్స్‌తో 40 EMI పద్ధతిలో 75 గజాల ఓపెన్ ప్లాట్స్ కలవు. నెలకు 10 వేలు మాత్రమే. డైరెక్ట్ కంపెనీ ఆఫర్. సైట్ విజిట్ కొరకు: 9949695027. NT-331722

★రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ దగ్గర FOXCON & TSIIC దగ్గరలో HMDA లేఅవుట్‌లో ఓపెన్ ప్లాట్లు కలవు. నియర్ by IT సెక్టార్. సంప్ర॥ 9603849814. NT-332577

★ఔషపూర్ & కేపాల్ దగ్గరలో 100 ఫీట్ రోడ్ ఫేసింగ్‌తో HMDA ప్రాజెక్ట్, 70% బ్యాంకు లోన్‌తో కలదు. స్పాట్ రిజిస్ట్రేషన్. సంప్రదించండి: 9494810299. NT-339550

★800 Sq.yards (East & West Facing) Sale in Sanctum at Chevella. (Owner) Facing 80 Ft. Road. Phone: 7893218886, 8125590714. NT-331655

★DTCP Layout @ Nandiwanaparthy (Yacharam) 10,299/- per Sq.yd.; YDTA Layout Yadagirigutta 9,299/- per Sq.yd. Call for more Details: 9553147826. NT-325791

★ఘటకేసర్‌కి అతి దగ్గరలో HMDA ప్లాట్లు తక్కువ ధరకు కలవు. ఇప్పుడే ఇళ్లు కట్టుకోవచ్చు. బీబీనగర్ & భువనగిరి వద్ద HMDA ప్లాట్లు కలవు. 9704695889, 9505980640. NT-332587

★Shadnagar Towards Rameswaram Road, Jogammaguda Village, Raikal Highway to 2 Km. 150 Sq.yrds. Plot for Sale. per yard Rs. 8,000/-. Orange County, Aakash. Ph: 9247775531, 9346298584. NT-326228

HMDA PLOTS

★ఔషపూర్ కె పాల్ ఎయిమ్స్ దగ్గరలో 100 ఫీట్ రోడ్ ఫేసింగ్ లేఔట్ & 70% బ్యాంక్ లోన్ సౌకర్యంతో అన్ని రకాలుగా అభివృద్ధి చెందిన మా HMDA ప్రాజెక్టులో ప్లాట్లు కొనే సువర్ణ అవకాశం. మొదటి 5 ప్లాట్ల బుకింగ్‌కు 5 గ్రాముల బంగారం ఉచితం. సంప్ర: శంకర్-9848028322. NT-336701

LAND FOR SALE

★ఊటీ (Ooty Tamilnadu) ఆహ్లాదకరమైన వాతావరణంలో 8 ఎకరాల భూమి, ఇల్లు గెస్ట్‌హౌసెస్ & రిసార్ట్స్ విల్లాలు కట్టుటకు అమ్మబడును. 9500108888. NT-326226

REAL ESTATE

★శ్రీనివాస కన్‌స్ట్రక్షన్: నాణ్యమైన మెటీరియల్, అతి తక్కువ ధరలో (1,699- Sq.ft. నుండి ప్రారంభం)తో మీ ఇల్లు కట్టి ఇవ్వబడును. 9346520118. NT-331710

FLAT FOR SALE

★Jeedimetla, TSIIC Colony, Shapur Rd., New 2&3 BHK, 1000-1550 Sft. @ 5500 Per SFT. Gym, Party Area, 100% Vastu, Power Backup Ph: 9989225665, 8790738313. NT-331714

HOUSE FOR SALE

★Kompally, Triplex Villa for Sale: Gated Community, Behind NCL Colony, 238 Sq.yds., 5 BHK, 3545 Sft., N/E Facing, Internal Lift @ 3.60 Cr. Cont: 9440631039. NT-332564

SPACE FOR RENT / LEASE

★Plot No. 5, Bhadragiri Enclave, Srinivasa Colony, Near Shivalayam, Fathulguda, East Nagole, R.R. Dist. Space 2000 Sft. G.F + 1000 Sft. (Mazine Floor), Total 3000 Sft., Wash Room with all amenities. Comfortable Parking Space - No Traffic Disturbance. Best Space for: Super Market, Educational Institution, Godown, Small Scale Industry, Mini Function Hall. 9246508884. NT-000000

WANTED

jobs Apply Now!

★స్త్రీ/పు॥లు సెక్యూరిటీ గార్డ్, ASO, Qly: 10th-డిగ్రీ, 8 గంటలు, జీతం: 25 to 35 వేలు, Ex సర్వీస్‌మెన్ 8 గంటలు, జీతం: 30 వేలు, హౌస్‌కీపింగ్ 12 వేలు-15 వేలు All ఏరియాస్. Ph: 9030121804. NT-339549

★RTC 'X' రోడ్స్, గాంధీనగర్ బాయ్స్ హాస్టల్‌లో వంటమనుషులు & హౌస్‌కీపింగ్‌కు స్త్రీ/పు భార్యాభర్తలైన కావలెను. మంచి జీతం, ఉ॥ వసతి + భోజనం. Ph: 9292101119. NT-331666

★Required HR Executive. Exp.: 5+ years, Q: BBA/MBA, Job Location: Chintalkunta, L.B.Nagar. Candidate preferred Location: L.B.Nagar. Interview Date: 20th August. Contact: 9912202626. NT-331724

★లేడీ టెలికాలర్స్, లేడీ రిసెప్షనిస్ట్స్, లేడీ మేనేజర్స్ ప్రముఖ రైస్ ఎక్స్‌పోర్ట్ కంపెనీకి అర్జెంటుగా కావలెను. MCA., MBA., బి.టెక్., ఎం.టెక్., CA., డిగ్రీ, ఇంటర్, 10th. జీతం: 14 వేలు-39 వేలు, సుచిత్ర. డైరెక్ట్: 9989682256. NT-331725

WANTED

★We are seeking a Detail-Oriented and Efficient Typist to join our Advocate Office. Preference will be given to the Candidates, who has Experience in Legal Typing. Contact: 7799088997. NT-326231

★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073. NT-325790-All

WANTED ACCOUNTANT

★Required Senior Accountant. Skills: Advanced Computer Skills on MS Office, Accounting Software (Tally). Q: B.Com Degree or equivalent is Required, 10+ years of Exp. in Real Estate Sector. Location: Chintalkunta, L.B.Nagar. Interview Date: 20th August. Contact No.: 9912202626. NT-331723

WANTED LAND / BUILDING

★A Premium International School Requires Minimum 2 to 6 Acres Land with/without Building for 30 years Lease Nr. Kompally Rd., Attapur - Shamshabad Road, Gandipet, Narsingi - Kollur - Mokila - Nallagandla - Patancheru & Hayat Nagar area. Ph: 9848017745. NT-98211

CHANGE OF NAME

★I, PALAKURLA YADAIAH, R/o. H.No. 2-67/2, Ekwaipally Village, Kadthal Mandal, R.R. Dist., TS-509 358. Hence, I have Changed My Name to PALAKURLA YADAIAH GOUD, S/o. Palakurla Muthyalu. NT-326229

★I, EVA RAO SAWLANI, R/o. 4056, Tower 4, Prestige High Field, Financial Dist., Nanakramguda, Cyberabad, R.R. Dist., T.S-500 032. I declare that I want to Change My Name in My Daughter Passport as EVARAO instead of EVA RAO SAWLANI as per all the Identity Documents. NT-326227

LOST

★I, ANURADHA CHINTA, W/o. Chinta Venkata Subbarayudu, Aged 56 years, R/o. Q.No. 3481, Type-3, ODF Estate, Yeddumailaram, Shankarpally, Sangareddy. Lost My Bag during a visit to Gandhi Hospital, Sec'bad on 27-07-2024. The missing Bag containing My two Original Sale Deeds vide No. 1) 416/1999 & 2) 501/1999 of SRO of Peddamberpet, RR District. If found, pls. Call: 9867037037. NT-331667

★I, SRIHARI REDDY SUDI, S/o. Narendar Reddy Sudi and SUNITHA DIDA, W/o. Srihari Reddy Sudi, R/o. J1305, Rajapushpa Atria, Kokapet, Hyd., T.S-75. Both holders of Canadian Passports have Lost INDIAN OVERSEAS CITIZENSHIP IDENTIFICATION CARDS while travelling from Kokapet to Narsingi on 13-08-2024 around 5 p.m. with Numbers # A295371 and A295372. If found, pls. Cont: 9849471123. NT-332630

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...

4 లైన్లకు రూ.400/- (5% GST అదనం) ప్రతి అదనపు లైనుకు రూ.75/-

పూర్తి వివరాలకు: 'నమస్తే తెలంగాణ' ప్రధాన కార్యాలయం, #8-2-683, 1/7, 8 & 9, Krishnapuram, Rd. No.10, Banjara Hills, Hyderabad-34. Cell: 9848077857

దిల్‌సుఖ్‌నగర్ : 9182777805
మల్కాజిగిరి, E.C.I.L : 9182777125
L.B.నగర్, వనస్థలిపురం : 9182777209
ఉప్పల్, తార్నాక : 9182777806
అమీర్‌పేట్, మెహదీపట్నం : 9182777126
B.N.రెడ్డి నగర్, సంతోష్‌నగర్ : 9182777204
కూకట్‌పల్లి, బాలానగర్ : 9182777205

జల్సాలకు అలవాటుపడి బైక్‌ల చోరీ

వేర్వేరు ఘటనల్లో ముగ్గురు అరెస్టు..

జువైనల్‌హోంకు ఇద్దరు మైనర్లు

13 ద్విచక్రవాహనాలు స్వాధీనం

కేసుల వివరాలు వెల్లడిస్తున్న ఏసీపీ గ్యార జగన్, చిత్రంలో సీఐ రాజేందర్, ఎస్సై రవికుమార్

ఉస్మానియా యూనివర్సిటీ, ఆగస్టు 17: జల్సాలకు అలవాటుపడి ద్విచక్రవాహనాలు చోరీలు చేస్తున్న రెండు బృందాలను ఓయూ పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. ఇందులో ఇద్దరు మైనర్లను జువైనల్‌హోంకు తరలించారు. పరారీలో మరో మహిళ ఉన్నది. వారి నుంచి 13 వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. శనివారం ఓయూ ఏసీపీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఏసీపీ గ్యార జగన్ వివరాలను వెల్లడించారు.

☞ తార్నాకలో ఉండే యాసిన్ అలీ సిద్ధిఖీ ఈనెల 4న రాత్రి 12.30 గంటలకు స్వగ్రామానికి వెళ్తూ బైక్‌ను (డీఎల్ 3 ఎస్ఎల్ 2191)ను తార్నాక మెట్రో స్టేషన్ వద్ద పార్క్ చేశాడు. తిరిగి 6న ఉదయం 8గంటలకు రాగా, బైక్ కనిపించలేదు. పోలీసులకు ఫిర్యాదు చేయగా.. సీసీ ఫుటేజీల ఆధారంగా నిందితులను నిజాంపేటలో అరెస్టు చేశారు. ఏపీ, తూర్పు గోదావరి జిల్లా రాజమండ్రికి చెందిన దివ్వల లాజరు అలియాస్ రాము, కోనేటి రాజేశ్ స్నేహితులు. వారిద్దరూ ఉపాధి నిమిత్తం హైదరాబాద్‌కు వచ్చి, చిన్నచిన్న ఉద్యోగాలు చేసేవారు. జల్సాలకు అలవాటు పడి డబ్బు కోసం బైక్‌లను దొంగతనాలు చేయడం ప్రారంభించారు. ఇందులో భాగంగా తార్నాకలో ఒక బైక్, కాకినాడలో మరో బైక్‌ను చోరీ చేసి.. విక్రయించే క్రమంలో పోలీసులకు పట్టుబడ్డారు. వారి నుంచి రెండు బైక్‌లు స్వాధీనం చేసుకున్నారు.

☞ గత నెల 21న రాత్రి తొమ్మిది గంటల సమయంలో మహమ్మద్ యాసిన్ మాణికేశ్వరీనగర్ మెయిన్ రోడ్డు హెచ్‌పీ పెట్రోల్ బంకు పక్కన ఉన్న హిమాయత్‌అలీ మసీదుకు వచ్చి, తన యాక్టివా (టీఎస్ 09 ఈఏ 9